7వ పాఠం మే 7-13

# అబ్రహాముతో నిబంధన

సబ్బాతు మధ్యాహ్నము మే 7

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 15-19:20; రోమా 4:3,9, 22; గలతీ 4:21-31; రోమా 9:9; 4:11; ఆమోసు 4:4.**

**కంఠతవచనం : "అందుకు అబ్రాము -ప్రభువైన యెహోవా నాకేమి యిచ్చిననేమి? నేను సంతానములేనివాడనై పోవుచున్నానే. దమస్కు ఎలియజెరే నా యింటి ఆస్తికర్తయగును గదా" (ఆది 15:21).**

ఆది కాండము 15నకు వచ్చే సరికి కొన్ని ప్రాముఖ్యమైన ఘడియలను చూస్తున్నాము. ఇక్కడ దేవుడు అబ్రహాముతో ఒక నిబంధనను రూపకల్పన చేశాడు. నోవహుతో చేసిన నిబంధన తరువాత అబ్రహాముతో దేవుడు చేసిన నిబంధన రెండవదైయున్నది. నోవహు యొక్క నిబంధన వలెనే అబ్రహాము యొక్క నిబంధనలో కూడా ఇతర దేశాల ప్రమేయము కూడా ఉన్నది. అయితే చిట్టచివరకు అబ్రహాముతో చేసుకొన్న నిబంధన మానవులందరికి అనుగ్రహించిన నిత్యనిబంధనలో భాగమైయున్నది (ఆది 17:7; హెబ్రి 13:20).

అబ్రహాము యొక్క జీవితములో భాగముగా భయము మరియు ఆనందముతో కూడిన నవ్వు నిండుగా ఉన్నవి. అబ్రాము భయపడెను (ఆది 15:1). శారాయి కూడా భయపడెను (ఆది 18:15) మరియు హాగరు భయపడెను (ఆది 1:17) అబ్రాము నవ్వెను (ఆది 17:17) శారాయి నవ్వెను (ఆది 18:12). ఇష్మాయేలు నవ్వెను (ఆది 21:9) ఈ అధ్యాయములో మానవుని యొక్క సున్నితమైన భావములను గూర్చి, ప్రేమను గూర్చి ప్రతిధ్వనించుచున్నవి. దుర్మార్గులైన సొదొమ పట్టణస్తుల యొక్క రక్షణ విషయములో అబ్రహాము చాలా తీవ్రముగా స్పందించాడు. అతడు –శారాయి యెడల, హాగరు యెడల మరియు లోతు యెడల వారి సంరక్షణ విషయములో చాలా జాగ్రత్త తీసుకున్నాడు. అబ్రహాము యొద్దకు వచ్చిన ముగ్గురు అతిథుల యెడల అతడు ఎంతో ఆతిథ్యమర్యాదలు చూపాడు (ఆది 18:26)

ఈ సందర్భముగానే అబ్రహాము చూపించిన మర్యాదను బట్టియు అతడు గొప్పవంశమునందు పుట్టి ఘనతను మరియు గొప్పతనమును పొందుకొనుట వలన అతని పేరు అబ్రాము నుండి అబ్రహాముగా మార్చబడెను. అబ్రహాము అనగా అనేక జనములకు తండ్రిగా నియమింపబడినవాడు" (ఆది 17:5) అని అర్థము. అబ్రహాముతో దేవుడు చేసుకొనిన నిబంధన విశ్వ వ్యాపితముగా వర్తించాలని దేవుని యొక్క ప్రణాళికయై యున్నదని ఇక్కడ మనము చూడగలము.

– మే 14, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

ఆదివారం మే 8

## అబ్రహాము యొక్క విశ్వాసము

**ఆది 15:1-21; రోమా 4:3,4; 9,22 చదువుడి. విశ్వాసము ద్వారా జీవించడమంటే ఏమిటో అబ్రహాము ఏవిధముగా చూపెను. అతడు అర్పించిన దహనబలి అర్ధమేమిటి?**

.............................................................................................................

అబ్రామునకు వంశోద్ధారకుడు లేడనే కొరత విషయమై దేవుడు మొదటగా స్పందించాడు (ఆది 15:1-3). ఒక కుమారుడు తన సొంత దేహమునుండే కలుగును (ఆది 15:4) భవిష్యత్తులో మెస్సియ్యా రానైయున్న రాజునకు సంబంధించిన విషయములో ప్రవక్తయైన నాతాను కూడా అటువంటి భాషనే ఉపయోగించాడు (1సమూ 7:12) అబ్రామునకు మరొకసారి హామీ ఇవ్వబడెను మరియు "అతడు యెహోవాను నమ్మెను" (ఆది 15:6). దేవుడు తనకు చేసిన వాగ్దానము యొక్క నెరవేర్పు తన సొంత నీతి మీద ఆధారపడి కాదు గాని, అది దేవుని మీద ఆధారపడి యున్నదని అబ్రాము ఆ వాగ్దానమును నమ్మెను. (ఆది 15:6ని రోమా 4,5,6తో పోల్చి చూడుడి).

అక్కడ వారు జీవించుచున్న సంప్రదాయము ప్రకారము, అటువంటి భావము కలిగియుండుట అసాధారణమైన విషయమే. పురాతన ఐగుప్తీయుల మతము ప్రకారము ఒక మనుష్యుడు చేసిన నీతి కార్యములో వారి దేవతయైన "మాట్" యొక్క నీతికి వ్యతిరేకముగా ఉన్న యెడల దానిప్రకారము వారికి తీర్పు తీర్చబడును అనియు ఒకని జీవితములో ఏమి సంభవించిన వారు విశ్వసించిన వారి దేవత యొక్క అనుగ్రహమును బట్టి ఉంటుందనియు, నిరీక్షణను నీవే సంపాదించుకొనవలసియున్నదని ఐగుప్తీయుల నమ్మకమైయుంది.

అటువంటి నేపథ్యంలో దేవుడు ఒక బలియర్పణ ఆచారమును స్థాపించి దాని ప్రకారము అబ్రహామును చేయమని కోరెను. ప్రాథమికముగా ఆ బలియర్పణ మన పాపముల నిమిత్తమై క్రీస్తు మరణించనైయున్నాడనుటకు సాదృశ్యముగా ఏర్పాటు చేయబడెను. మానవులు కృప ద్వారా రక్షింపబడుదురు అనగా దేవుని యొక్క నీతి ఒక బహుమానముగా మానవులకు అనుగ్రహింపబడుట ద్వారా వారు రక్షింపడుదురని భావము. అయితే అతనికి బలియర్పణ చేయవలసిందని ఆజ్ఞాపించిన దానిలో అబ్రామునకు ప్రత్యేకమైన వర్తమానములు ఇమిడియున్నవి. బలియర్పించబడిన జంతువుల కళేబరములను రాబందులు ఆహారముగా తిన్న యెడల (ఆది 15:9-11) అబ్రాము యొక్క సంతతివారు 400 సం॥కాలముపాటు (ఆది15:13) బానిసత్వములో జీవించవలసియున్నారు లేక 4 తరాల వారు (ఆది 15:16) బానిసత్వములో జీవించవలసియున్నారు. అటుతరువాత నాల్గవ తరములో అబ్రాహాము యొక్క సంతానము తిరిగి వారి పూర్వీకుల గృహమునకు వచ్చెదరు" (ఆది 15:16).

బలియర్పణములోని చివరి దృశ్యము ఉత్సాహమును రేకెత్తించేదిగా వుంటుంది. "అగ్ని జ్వాలయును కనబడి ఆ ఖండముల మధ్య నడిచి పోయెను" (ఆది 15:17) అబ్రహాము యొక్క సంతానమునకు వాగ్దానభూమిని అనుగ్రహిస్తానని దేవుడు చేసిన వాగ్దానము

నెరవేరుననుటకు ఆ అసాధారణమైన మరియు వింతైన అగ్ని జ్వాల సూచనగా ఉన్నది (ఆది 15:18).

ఆ వాగ్దాన భూమి యొక్క హద్దులు ఏవనగా: ఐగుప్తు నది నుండి మహా గొప్ప నదియైన యూఫ్రటీసు (ఆది 15:18) వరకు ఉంటున్నది. ఏదెను వనము యొక్క హద్దులను మనకు గుర్తు చేస్తున్నది (ఆది 2:13, 14తో పోల్చి చూడుడి). ఇందునుబట్టి ఈ ప్రవచనము ఇశ్రాయేలు యొక్క నిర్గమము మరియు ఇశ్రాయేలీయులకు అనుగ్రహింపబడిన నివాస స్థలమునకు సంబంధించినదే కాకుండా ఇంకా ఎంతో భావము ఇందులో ఉన్నది. అబ్రహాము యొక్క సంతానము కానాను దేశమును స్వతంత్రించుకొనుట అంటే దేవుని ప్రజలకు అంత్య కాలమున లభించు రక్షణకు మరియు వారు తిరిగి ఏదెను వనములో ప్రవేశించెదరనుటకు నిదర్శనమైయుంది.

**మన సంరక్షణకు ఏకైక నిరీక్షణగా మనము క్రీస్తు పైన ఆయన నీతిపైన మన దృష్టిని నిలుపుటకు ఎట్లు నేర్చుకొనగలము? మనము చేసిన మంచి కార్యాలు లెక్కించుటకు ప్రయత్నిస్తే ఏమి సంభవించును?**

సోమవారం మే 9

## అబ్రహామునకు ఎదురైన అనుమానములు

**ఆది 16:1-16 చదువుడి. దేవుడు అబ్రహామునకు వాగ్దానము చేసినను అతడు హాగరుతో ఉండుటకు తీసుకొనిన తీర్మానము యొక్క ప్రాధాన్యత ఏమిటి? విశ్వాసమునకున్న రెండు విభిన్న వైఖరులకు సాదృశ్యముగా ఆ ఇద్దరు స్త్రీలు ఏవిధంగా ప్రాధాన్యత వహించారు? (గలతి 4:21-31).**

.....................................................................................................

అబ్రామునకు అనుమానము కలిగినప్పుడు (ఆది 15:2) తనకు ఒక కుమారుడు జన్మిస్తాడని దేవుడు ఎటువంటి అరమరికలేకుండా హామీ ఇచ్చినప్పటికి అబ్రామునకు కుమారుడు కలుగలేదు. దేవుని యొక్క చివరి ప్రవచనము ఎంతో శక్తివంతముగా గుర్తు చేయబడినప్పటికి అబ్రాము తన విశ్వాసమును కోల్పోయాడు. శారాయితో తనకు కుమారుడు కలగడము ఇక సాధ్యము కాదనుకునే అభిప్రాయమునకు అబ్రాము వచ్చెను. శారాయి నిరుత్సాహముతో నిండియున్నది. ఆ స్థితిలో ఆమె ఒక అడుగు ముందుకు వేసి తనవంతు ప్రయత్నముగా మధ్య తూర్పు ప్రాంతములో ఉన్న సామాజిక ఆచారము ప్రకారము గర్భస్థ శిశువును పెంచుట కొరకు శారాయి తన దాసియైన హాగరును నియమించినది. ఆవిధానము పని చేసియున్నది. దేవుడు ఇచ్చిన వాగ్దానము విషయములో ఉన్న విశ్వాసము కన్నా ఈ మానవ వ్యూహరచన ఎక్కువ ప్రయోజనకరముగా పనిచేసినట్లు కనిపించింది.

ఈ వాక్యములు శారాయి మరియు అబ్రహాము మధ్య ఉన్న బాంధవ్యము ద్వారా ఏదెను వనములో ఆదామవ్వల వృత్తాంతమును గుర్తు చేస్తున్నాయి. ఈ రెండు వాక్యములలో ఒకే విధముగా కనిపిస్తున్న నమూనాలు ఉన్నవి. శారాయి హవ్వవలెను చాలా చురుకుగా వ్యవహరించింది. ఆదామువలె అబ్రాము కూడా నెమ్మదిగా ఉన్నాడు. ఈ వాక్యాలలో తీసుకొని మరియు ఇవ్వమని మాటలున్నవి. ఈ రెండు వృత్తాంతాల మధ్య ఉన్న సమానమైన విషయాలను బట్టి ఇటువంటి క్రియలను దేవుడు అంగీకరించలేదని విదితమగుచున్నది. కృప మరియు క్రియలను గురించి (గలతి 4:23-26) తన అభిప్రాయమును వివరించడాన్ని అపొస్తలుడైన పౌలు ఈ వృత్తాంతమును తీసుకున్నాడు. ఈ రెండు కథనాలలో కూడా పర్యవసానము మాత్రము ఒకటే. దేవుని చిత్తమునకు వేరుగా జరిగిన మానవ ప్రయత్నములు భవిష్యత్తు సమస్యలకు దారి తీస్తాయనే విషయము బయలుపర్చబడినది. ఈ క్రియలు జరిగినప్పుడు దేవుని ప్రమేయమేమియు అందులో లేనట్లు స్పష్టముగా తెలుస్తున్నది. శారా దేవుని గూర్చి మాట్లాడుచున్నది గాని ఆమె ఎన్నడూ దేవునితో మాట్లాడలేదు. ఆవిధముగానే ఆ విషయములో దేవుడు కూడా వారిరువులో ఏ ఒక్కరితోను మాట్లాడలేదు. దీనికి ముందున్న అధ్యాయములో దేవుడు ఎంత సన్నిహితముగా వారితో మాట్లాడాడో కనిపిస్తున్నది. ఈ అధ్యాయములో వ్రాయబడిన కార్యములలో దేవునిని వారు చేర్చలేదు.

అబ్రాము యొక్క గృహమును విడిచి పెట్టి వెళ్ళినపుడు మాత్రమే దేవుడు హాగరునకు ప్రత్యక్షమయ్యాడు. ఆయన ప్రమేయము లేకుండా మానవులు వారి ఉద్దేశముల ప్రకారము వారివారి పనులు చేసుకొనుచున్నను దేవుడు వారిని కనిపెట్టుకొనియున్నట్లు ఈ ఆకస్మికముగా కనిపించటమనే సంఘటన రుజువు చేయుచున్నది. "యెహోవా దూత" (ఆది 16:7). అనే ఈ బిరుదు తరచుగా ప్రభువైన దేవుడు "యావెహ్" (ఆది 18:1; 13, 22 చూడుడి)ను సూచించుచున్నది. ఇప్పుడు దేవునివైపు నుండే ముందుగా హాగరుతో మాట్లాడి, ఆమెకు కుమారుడు జన్మిస్తాడనియు అతనికి ఇష్మాయేలు అని పేరు పెట్టుదువనియు చెప్పెను. ఇష్మాయేలు అనగా "దేవుడు వింటాడు" అని అర్థము (ఆది 16:11). హాస్యాస్పదముగా ఈ వృత్తాంతము "వింటున్నది" (షమ) అనే భావముతో ముగిసినది అదే సమయములో ఈ వృత్తాంతము యొక్క ఆరంభములో అబ్రాము శారాయి యొక్క స్వరమునకు అంగీకరిస్తూ "వినియున్నాడు" (షమ) (ఆది 16:2) అని పేర్కొనబడినది.

**అబ్రామునకు కలిగిన విశ్వాసము లేని పరిస్థితి మనకు కూడా అంతే సులభముగా ఎందుకు సంభవిస్తుంది?**

మంగళవారం మే 10

## అబ్రాహాముతో తీసుకొనిన నిబంధన యొక్క గురుతు

జరిగిపోయిన వృత్తాంతములో అబ్రామునకు విశ్వాసము కొదువుగా ఉన్నందున

దేవునితో అతనికున్న ఆధ్యాత్మిక జీవితము సాఫీగా జరగలేదని కనిపిస్తుంది. ఆ సమయములో దేవుడు నెమ్మదిగా ఉండిపోయాడు. అయితే ఇప్పుడు మరొకసారి దేవుడు అబ్రాముతో మాట్లాడుచున్నాడు. అబ్రాముతో దేవుడు తిరిగి సంబంధమును నెలకొల్పుకొని అతనితో ఒక నిబంధనను చేసుకొనే స్థితికి తీసుకొని వచ్చెను (ఆది 15:18).

ఇప్పుడు దేవుడు ఒక నిబంధన గురుతును ఇచ్చియున్నాడు. విద్యావేత్తలు సున్నతిని గూర్చిన అర్థమును చాలా వివరముగా చర్చించారు. అయితే సున్నతి ఆచార కర్మలో రక్తము చిందించడము ఉన్నది. కాబట్టి (నిర్గమ 4:25 చూడుడి). అది బలియర్పణ వంటిదనియు, దానిలో పాల్గొనేవానికి నీతి ఆరోపింపబడుతుందని అర్థము చేసుకొనవచ్చును (రోమా 4:11తో పోల్చి చూడుడి).

సున్నతి అనే ఆచారకర్మ ఆ నిబంధనలో భాగమైయున్నందున అది మొదట పేర్కొనబడిన మెస్సియాకు సంబంధించిన ప్రవచనముగ ప్రాధాన్యత సంతరించుకున్నది (ఆది 17:7తో ఆది 3:15ను పోల్చి చూడుడి). ఈ రెండు వాక్యాలలో ఉన్న సమాన విషయాలు మనుష్యుల యొక్క భౌతికమైన జననమును గూర్చే కాకుండా భూమి మీద ఉన్న జనులందరికి రక్షణ విషయమైన వాగ్దానముగా అది కనిపిస్తుంది. నిత్యనిబంధనకు సంబంధించిన వాగ్దానము (ఆది 17:7). మెస్సియా యొక్క సంతానము చేయు కార్యమును గూర్చి అనగా క్రీస్తు చేయు బలియర్పణను ఎందరైతే విశ్వాసము ద్వారా ఒప్పుకుంటారో వారికి ఆ విశ్వాసమును బట్టి నిత్యజీవము వాగ్దానము చేయబడుచున్నది. (రోమా 6:23 మరియు తీతు 1:2తో పోల్చి చూడుడి).

శాశ్వతమైన భవిష్యత్తునకు సంబంధించిన ఈ వాగ్దానము అబ్రహాము శారాల యొక్క పేర్లను మార్చివేయుటలో వున్నది. వారి పేర్లు ఇప్పుడున్న స్థితికి సూచనగా ఉన్నది. అబ్రాము అనగా "హెచ్చింపబడిన తండ్రి" మరియు శారాయి అనగా రాజకుమార్తె అని అర్థము నిస్తుంది. అయితే వారి పేర్లు "అబ్రహాము" "శారా" గా మార్చబడినపుడు ఆ పేర్లు భవిష్యత్తుకు చెందినవిగా సూచిస్తున్నవి. "అబ్రహాము అనగా అనేక జనములకు తండ్రి అనియు "శారా" అనగా "రాజకుమారి" (ప్రజలందరికి) అని అర్థము. అదేవిధముగా ఇస్సాకు అనే పదమునకు (అతడు నవ్వును) అనే అర్థము. దానికి అబ్రహాము నవ్విన సందర్భము సమాంతరముగా ఉన్నది (అబ్రహాము నవ్విన సందర్భము మొట్టమొదటగా బైబిలులో లిఖించబడినది (ఆది 17:17). అబ్రహాము నవ్విన నవ్వులో కొంత వ్యంగము, కొంత ఆశ్చర్యమునకు లోనైన సందర్భము వచ్చే నవ్వుగా ఉంది. దానిని మనము ఏవిధముగా చూచినా ప్రభువైన దేవుడు స్పష్టముగా చేసిన వాగ్దానమును అబ్రహాము నమ్మినా, ఆ నమ్మకముతో జీవించుటకు అతడెంతో ఇబ్బంది పడుతూ ఉండేవాడు.

**అబ్రహాము చేసినట్లు కొన్ని విషయాలలో మనము ఇబ్బంది పడుతూ అవి సంభవిస్తాయనే నమ్ముతూ జీవించుటకు ఎట్లు నేర్చుకొనగలము. కొన్ని సమయాలలో అనుమానము ఎదురైనను నమ్మిన విషయాన్ని విడిచి పెట్టకుండా జీవించుట ఎందువలన చాలా ప్రాముఖ్యము?**

బుధవారం మే 11

## వాగ్దాన పుత్రుడు

సున్నతి చేసుకొనవలసినదిగా ఇష్మాయేలుకే కాకుండా అబ్రహాము యొక్క కుటుంబములోని మగ సంతానమందరూ విధిగా సున్నతి చేసుకొనవలెను (ఆది 17:23–27) "కోల్" అనే పదము "అందరు" లేక ప్రతి ఒక్కరూ అని అర్థమునిస్తుంది. ఈ పదము 4సార్లు తిరిగి చెప్పబడినది (ఆది 17:23–27) అందరూ దానిలో పాల్గొనవలసినవారే (మగవారు) అదే సందర్భములో దేవుడు అబ్రహాముకు ప్రత్యక్షమై ఒక కుమారుడు "ఇస్సాకు" అతనికి పుట్టబోవుచున్నాడనే వాగ్దానమును స్థిరపర్చాడు.

**ఆది 18:1–15; రోమా 9:9 చదువుడి. అబ్రహామును దర్శించుటకు వచ్చిన అతిథులను అతడు వారిని సత్కరించిన విధానమునుండి మనము ఏ గుణపాఠమును నేర్చుకొనగలము? అబ్రహాము చేసిన సత్కార్యములను దేవుని యొక్క స్పందనను నీవెట్లు వివరించగలవు?**

..............................................................................................

ఆ ముగ్గురు అతిథులను గూర్చి అబ్రహామునకు తెలుసో లేదో అనే విషయము స్పష్టముగా లేదు (హెబ్రీ 13:2) అయితే ఆ ముగ్గురిలో దేవుడు తానే స్వయముగా వచ్చియున్నట్లు అబ్రహాము ప్రవర్తించాడు. "అబ్రహాము ఎండవేళ గుడారపు ద్వారమందు కూర్చొనియున్నాడు" (ఆది 18:1).

ఎడారి ప్రాంతములో అతిథులు చాలా అరుదుగా కనిపిస్తారు కాబట్టి వారిని కలుసుకోవాలని ఎదురు చూస్తున్నట్లున్నాడు అబ్రహాము. అతడు అప్పటికే 99 సం॥రాల వయస్సున్నప్పటికి అబ్రహాము ఆ మనుష్యులను చూచి వారివైపు పరుగెత్తెను (ఆది 18ం2). ఆ ముగ్గురిలో ఒకరిని "అదొనాయ్" నా ప్రభువా (ఆది 18:3) అని పలికెను. ఆ హోదా సాధారణముగా దేవునికే చెల్లుతుంది (ఆది 20:4; నిర్గమ 15:17) వారికి ఆహారమును సిద్దము చేయుటకు పరుగెత్తుకొని వెళ్ళి త్వరత్వరగా సిద్దము చేయించెను. (ఆది 18:6,7) వారి ప్రక్కన నిలువబడి, అవసరాన్ని బట్టి వారికి ఆహారమును వడ్డించుటకు సిద్దముగా ఉన్నాడు (ఆది 18:8).

పరలోకమునకు చెందిన అతిథుల యెడల అబ్రహాము చూపించిన ప్రవర్తనపరులను ఆదరించే విషయములో ఒక మాదిరికరమైన ప్రోత్సాహాన్ని ఇక్కడ అబ్రహాములో చూస్తున్నాము (హెబ్రి 13:2) వాస్తవానికి అబ్రహాము చూపిన గౌరవ మర్యాదలు, సత్కారము చేసే విషయములో ఒక మాదిరికరమైన వైఖరిని అతడు చూపించాడు. అతిథులకు గౌరవ మర్యాదలుచూపుట కనీస ధర్మమే కాకుండా అది ఒక మతపరమైన విధిగాను మరియు అది దేవునికే చేయుచున్న సేవగా పరిగణించబడేది (మత్త 25:35–40తో పోల్చి చూడుడి) ఈ విషయములో అతిథులను స్వీకరించిన వారికన్నా దేవుడు ఆకలిగొనిన వారితోను మరియు అవసరతలో ఉన్న వారితోను వారి పక్షాన ఉన్నట్లు కనిపిస్తున్నది.

మరొక ప్రక్కన ఈ దృష్టాంతము ద్వారా మానవ జాతి యెడల దేవుని కృప మరియు ప్రేమ ఏవిధముగా ఉన్నదో బయలుపర్చబడుచున్నది. దేవుడు ఈవిధముగా కనిపించుటలో క్రీస్తును చూడవచ్చును. క్రీస్తు తన పరలోకపు నివాసమును విడిచి పెట్టి, మానవులకు పరిచర్య చేసే దాసుడుగా మారి, మానవుల యొద్దకు చేరుకోగలిగాడు (ఫిలిప్పి 2:7,8) ఇక్కడ దేవుడు ప్రత్యక్షమగుట అంటే ఆయన వాగ్దానము నమ్మదగినదనియు తప్పనిసరిగా నెరవేరుననియు రూఢియగుచున్నది (ఆది 18:10) ఆయన, ఆయన వెనుక దాగుకొనియున్న 'సాతాను' చూస్తున్నాడు (ఆది 18:10) మరియు ఆమెలో కలుగుచున్న తలంపులను ఒక అప్తుని వలె గ్రహించియున్నాడు (ఆది 18:12) ఆమె నవ్వినదని ఆయనకు తెలుసు. ఆయన మాటలలో 'నవ్వెను" అనేదే అక్కడ ఆయన ఉపయోగించిన చివరి మాటగా ఉన్నది. ఆమెకు ఎక్కడ అనుమానము కలిగెనో అక్కడే దేవుడు తన మాటను నెరవేర్చబోవుచున్నాడు.

**"ఆకలి గొనిన వారితోను, అవసరతలో ఉన్న వారితోను ఒకడుగా దేవుడు తనను తాను పోల్చుకొనెను" అనే భావమును గూర్చి ఆలోచించుడి. మనము జ్ఞాపకముంచుకొనుటకు ఈ అంశము ఎందుకంత ప్రాముఖ్యమైనది?**

గురువారం **మే 12**

## సొదొమలో లోతు

**ఆది 18:16-19:29 చదువుడి. అబ్రహాము లోతు యెడల చూపించిన బాధ్యత ప్రవచనమునకు సంబంధించిన అతని సేవ ఎట్లు మార్పు కలిగించింది?**

.......................................................................................................................

అబ్రహామునకు ఒక కుమారుడు అనుగ్రహింపబడునని దేవుడు చేసిన వాగ్దానమును మరొకసారి నిర్ధారణ చేసాడు. అయితే ఆ సంతోషకరమైన వార్తను బట్టి సంతోషించుటకు బదులుగా, సొదొమలో ఉన్న లోతు యొక్క గతిని గూర్చి దేవునితో చాలా తీవ్రమైన ఆందోళనతో అబ్రహాము మాట్లాడుచున్నాడు. దేవుడు తన చిత్తమును అబ్రహామునకు తెలియజేయుట వలన అతడు ఒక ప్రవక్త మాత్రమే కాకుండా దుర్మార్గుల కొరకు వారి పక్షమున మధ్యవర్తిత్వమును వహించే ఒక ప్రవక్తగా కూడా ఉన్నాడు. హీబ్రూ పద జాలము "ఇంక యెహోవా సన్నిధిని నిలువబడెను (ఆది 18:22)అనే మాటలు "ప్రార్థించుచున్నాడు" అనుటకు నిదర్శనము.

సొదొమలో నివాసముంటున్న తన సోదరుని కుమారుడైన లోతును రక్షించుటకు అబ్రహాము దేవునితో ప్రాధేయపడుచున్నాడు. 50 మందితో మొదలు పెట్టి 10 మంది సొదొమీయులు నీతిమంతులున్నట్లయితే సొదొమ పట్టణమును కాపాడుమని వేడుకుంటున్నాడు.

మనము ఈ వృత్తాంతమును చదివినప్పుడు, ఇద్దరు దూతలు లోతు యొద్దకు వచ్చి సొదొమకు ఎటువంటి ఆపద రాబోవుచున్నదో తెలియపర్చినప్పుడు (ఆది 19:1-10) ఆ ప్రజలు ఎంత దుర్మార్గముగా ఉన్నారో దాని చుట్టూ ఉన్న దేశాలు కూడా దుర్మార్గముగానే

ఉన్నవి కాబట్టి సొదొమ పట్టణము కూడా దుర్మార్గముగానే ఉన్నది. అందులననే లోతు కుటుంబమును ఆ ప్రాంతము నుండి వెళ్ళగొట్టబడిరి (ఆది 15,16).

ఇప్పుడు సొదొమ యొక్క చివరి రాత్రి రాబోవుచున్నది. ఆ పట్టణము మీద పగ తీర్చుకొనుటకు శత్రువుల నీడ దాని మీద పడియున్నది. అయితే మనుష్యులు ఆ స్థితిని గమనించలేదు. ఆ పట్టణము యొక్క నాశనమును ప్రారంభించుటకు దేవదూతలు సమాయత్తమవుచుండగా మానవులు సంపాదన మీదను, శరీరేచ్ఛల మీదను వారి దృష్టి పెట్టియున్నారు. ప్రతిరోజు వచ్చిన వెళ్ళిపోతున్నట్లే చివరిరోజు కూడా వచ్చింది. అన్నిచోట్ల సుందరముగాను మరియు పూర్తి సంరక్షణలోను ఉన్నట్లు కన్పించింది. సూర్యుడు అస్తమించుచున్న సమయములో ఆ పట్టణము యొక్క ప్రభావము తళతళలాడుచున్నది. పట్టణములో చల్లని గాలులు వీచుచున్నవి. జనులందరు ఆనందముగా శరీరేచ్ఛలను తీర్చుకొనుటకు ఇటు అటూ పరుగెత్తుచున్నారు. –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుటలు 157,158.

చివరికి దేవుడు కేవలం లోతును అతని భార్యను, ఇద్దరుకుమార్తెలను రక్షించెను (ఆది 19:15). పదిమంది ఉన్నట్లయితే అనుకున్న దానిలో సగము కన్నా తక్కువ మందే రక్షింపబడిన వారిలో ఉన్నారు. లోతు యొక్క హెచ్చరికను ప్రమాదకరమైనదిగా భావించిన అతని ఇద్దరు అల్లుళ్ళు సొదొమ పట్టణములోనే మిగిలిపోయారు (ఆది 19:14).

సుందరమైన ఆ పట్టణము నాశనము చేయబడినది. హెబ్రీ క్రియాపదము "హాఫీజ్" నాశనము చేయబడిన "పడద్రోయబడిన" అని భావముగల పదము ఈ వాక్యములలో అనేకమార్లు కనిపించుచున్నది. (ఆది 19:21,25,29) మరియు సొదొమ పట్టణము యొక్క నాశనమునకు సూచనగా ఉన్నది (ద్వితి 29:23; ఆమోసు 4:11) ఇక్కడ భావమేమంటే జలప్రళయములో సంభవించినట్లు ఈ పట్టణము కూడా సమస్తమును పోగొట్టుకొని శూన్యముగా మిగిలింది. అనగా సృష్టికి ముందున్నట్లు మారిపోయినది (ఆది 6:7). సొదొమ నాశనము ఏదెను వనమునకు తిరిగి వెళ్ళినట్లయినది. (ఆది 13:10) సొదొమ పట్టణ నాశనములో రానున్న దానిని చూపించినట్లు అంత్యదిన నాశనమునకు సాదృశ్యముగా ఉంది (యూదా 7).

## శుక్రవారం మే 13

## అదనపు అధ్యయనము

**ఎలెన్ జి వైట్ పితరులు ప్రవక్తలులో ధర్మశాస్త్రము–నిబంధనలు" పుటలు 370–373**

అబ్రహాము సహనముతో పట్టు విడువకుండ సొదొమ ప్రజల పక్షమున దేవునిని వేడుకుంటున్నాడు. (ఆది 18:22–33). ఈ సన్నివేశములో దుర్మార్గుల విషయములో పాపపు స్థితిలో కూడా నిరపరాధులుగా కనిపించవచ్చును. అబ్రహాము విడువకుండా కనీసము 10 నీతిమంతులున్నను ఆ పట్టణమును కాపాడుమని ప్రాధేయపడుటకు ఒక సమూల మార్పును

కోరుకునే భావము అందులో కనిపిస్తున్నట్లు గెర్‌హర్డు హేజల్ అభిప్రాయము తెలుస్తున్నది.

"ఒక సమూల మార్పును కోరే విధముగా పూర్వ కాలమందు ఒక నిరపరాధి అపరాధులగుంపులో పడిపోయి శిక్షకు పాత్రులైనప్పుడు అతని నిమిత్తమై ఒక నూతన తీర్పు అమలులోనికి వచ్చెను. ఇక్కడ నీతిమంతులైన శేషింపబడిన వారి నిమిత్తము "యావెహ్" తన యొక్క నీతినిబట్టి 'ట్సిడకహ్" దుర్మార్గపు పట్టణమును క్షమించు ఈ అభిప్రాయము "యావెహ్" యొక్క దాసుని ప్రవచన పలుకులలో అనేకమంది రక్షణార్ధమై కనిపించుచున్నది" –జెల్‌హర్డు ఎఫ్ హేజల్, శేషించబడినవారు,శేషించబడిన వారి యొక్క చరిత్ర ఆదికాండము నుండి యెషయా వరకు, 3వ ముద్రణము, బెరిన్ స్ప్రింగ్స్ ఎమ్.ఐ. ఆండ్రూస్ విశ్వవిద్యాలయము ప్రెస్, 1980, పుటలు.

"సొదొమ పట్టణము మీద పడిన నాశనము వలె నేడు మన చుట్టూ నిరీక్షణ లేని భయంకరమైన స్థితిలో సొదొమ వలె కూలిపోవుటకు సిద్దముగా ఉన్నారు. ప్రతిరోజు ఎవరో ఒకరి కృప కాలము ముగిసిపోవుచున్నది. కృపకు అందలేని స్థితిలోనికి ప్రతి గంటకు కొంతమంది దూరమైపోతున్నారు. ఆ భయంకరమైన తీర్పు ఘడియనుండి తప్పించుకొనమని హెచ్చరించే గొంతుకులు, స్వరములు ఏమైపోయినవి? అటువంటి వారిని మరణము నుండి జీవములోనికి లాగగలిగే చేతులు ఏమైనవి? అట్టి వారికొరకు ప్రాధేయపడే మనసు కలిగిన వినయముతో దేవుని అడిగే విశ్వాసులు ఏరి? అబ్రహాము యొక్క ఆత్మ క్రీస్తు యొక్క ఆత్మవంటిది దేవుని కుమారుడే మనకు అందుబాటులో ఉన్న గొప్ప మధ్యవర్తిత్వము వహించే వ్యక్తియైయున్నాడు. క్రీస్తు తానే ఆ మధ్యవర్తి ఏ ఒక్క పాపి నశించిపోకూడదని పాపుల పక్షమున ప్రాధేయపడుచున్నాడు" –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 140.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. రంగుల ధనుస్సు మరియు సున్నతి పొందుట ఈ రెండు నిబంధనలకు దూరముగా ఉన్నవి. రెండు నిబంధనలలో ఉన్న సమానమైన విషయాలు మరియు వేరుగా ఉన్న విషయాలు ఏమిటి?
2. దేవుని ద్వారా పిలువబడినను క్రొత్త నిబంధనలో విశ్వాసులకు తండ్రిగా పిలువబడినను అబ్రహాము కొన్ని విషయాలలో పొరపాట్లు చేసియున్నాడు. అతని మాదిరి నుండి మనము నేర్చుకొనే పాఠమేమిటి? అతని యొద్ద నుండి నేర్చుకొనకూడని విషయాలేమిటి?
3. తప్పిపోయిన వారిని దేవుడు శిక్షించడు. ఎందువలనంటే ఆ భావము ఆయన ప్రేమయై యున్నాడనే భావమునకు విరుద్దమైనదని వాదిస్తూ ఉంటారు. ఆయన శిక్షస్తాడు లేక శిక్షించడు అనుటకు కారణములేమిటి?